హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

## ఉద్ధరించుట

**మూలవాక్యము:- కీర్తన 69:29**

**నేను బాధపడినవాడనై వ్యాకులపడుచున్నాను దేవా, నీ రక్షణ నన్ను ఉద్ధరించును గాక.**

ఆత్మహత్య తప్ప వేరొక మార్గము లేని వారికి, ఎలాంటి రక్షకులు, ఆధారము, నమ్మకము లేని వారికి, ఒక్కసారిగా అకస్మాత్తుగా జవాబు వస్తే ఎలా ఉంటుంది. అలాంటి పరిస్థితిని ఉద్ధరించటం అంటారు. మనుష్యులు ఉద్ధరించుటమేమో గాని పరిశుద్ధగ్రంథం దేవుడు ఉద్ధరించటం గురించి ఋజువులతో వివరించింది.

పాడైపోతున్న మానవ జీవితాలను ఉద్ధరించటానికి సాక్షాత్తు దేవుడే తన కుమారుని సిలువ మరణమునకు అప్పగించుటకు సిద్ధపడ్డాడు.

దేవుడు ఎవరిని ఉద్ధరిస్తాడు:

**1. ఆపదలలో ఉన్న వారిని (ఇశ్రాయేలీయులను) :-**

**1.కీర్తన 20:1** ఆపత్కాలమందు యెహోవా నీకుత్తరమిచ్చునుగాక యాకోబు దేవుని నామము నిన్ను ఉద్ధరించునుగాక

**2.కీర్తన 107:6** వారు కష్టకాలమందు యెహోవాకు మొఱ్ఱపెట్టిరి ఆయన వారి ఆపదలలోనుండి వారిని విడిపించెను.

**3.కీర్తన 88:3** నేను ఆపదలతో నిండియున్నాను నా ప్రాణము పాతాళమునకు సమీపించియున్నది.

**4.కీర్తన 34:19** నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపించును.

**2. పడిపోవువారినందరిని:- కీర్తన 145:14**

యెహోవా పడిపోవువారినందరిని ఉద్ధరించువాడు క్రుంగిపోయిన వారినందరిని లేవనెత్తువాడు.

**కీర్తన 36:12 ఆదిగో పాపముచేయువారు అక్కడ పడియున్నారు లేవలేకుండా వారు పడద్రోయబడి యున్నారు.**

**లూకా 10:33-35** అయితే ఒక సమరయుడు ప్రయాణమై పోవుచు, అతడు పడియున్న చోటికి వచ్చి। అతనిని చూచి, అతనిమీద జాలిపడి, దగ్గరకుపోయి, నూనెయు ద్రాక్షారసమును పోసి అతని గాయములను కట్టి, తన వాహనముమీద ఎక్కించి యొక పూటకూళ్ల వాని యింటికి తీసుకొనిపోయి అతని పరామర్శించెను. మరునాడతడు రెండు దేనారములు తీసి ఆ పూటకూళ్లవానికిచ్చి- ఇతని పరామర్శించుము, నీవింకేమైనను ఖర్చు చేసినయెడల నేను మరల వచ్చునప్పుడు అది నీకు తీర్చెదనని అతనితో చెప్పిపోయెను.

**2సమూ 24:14** అందుకు దావీదు- నా కేమియు తోచకున్నది, గొప్ప చిక్కులలో ఉన్నాను, యెహోవా బహు వాత్సల్యత గలవాడు గనుక మనుష్యుని చేతిలో పడకుండ యెహోవా చేతిలోనే పడుదుము గాక అని గాదుతో అనెను.

**3. మరణించుటకు సిద్ధముగా ఉన్న వారికి:- కీర్తన 9:14**

మరణద్వారమున ప్రవేశించకుండ నన్ను ఉద్ధరించువాడా, నన్ను ద్వేషించువారు నాకు కలుగజేయు బాధను చూడుము.

**2రాజులు 20:1**(హిజ్కియా) ఆ దినములలో హిజ్కియాకు మరణకరమైన రోగము కలుగగా, ఆమోజు కుమారుడును ప్రవక్తయునైన యెషయా అతనియొద్దకు వచ్చి- నీవు మరణమవుచున్నావు, బ్రదుకవు గనుక నీవు నీ యిల్లు చక్కబెట్టు కొనుమని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పగా।

హిజ్కియా కన్నీళ్లు విడిచాడు. ఆ కన్నీళ్లు చూచిన దేవుడు మరి 15సం॥ ల ఆయుష్షను ఇచ్చారు. (2రాజు 20:5-6)

**మరణాపేక్ష ఉన్న ఏలియాను అగ్ని రథములతో పరమునకు తీసుకెళ్లాడు:**

**1రాజు 19:4**(ఏలియా) తాను ఒక దినప్రయాణము అరణ్యములోనికి పోయి యొక బదరీవృక్షముక్రింద కూర్చుండి, మరణాపేక్షగలవాడై- యెహోవా, నా పితురులకంటె నేను ఎక్కువవాడను కాను; ఇంతమట్టుకు చాలును, నా ప్రాణము తీసికొనుము అని ప్రార్థనచేసెను.

**యేసుక్రీస్తు మరణమును మ్రింగివేయువాడు:**

**యెషయా 25:8** మరెన్నడును ఉండకుండ మరణమును ఆయన మ్రింగివేయును. ప్రభువైన యెహోవా ప్రతివాని ముఖముమీది బాష్పబిందువులను తుడిచివేయును. భూమిమీదనుండి తన జనులనిందను తీసివేయును ఈలాగున. జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు.

**దుష్టులు మారాలన్నది ఆయన సంకల్పం:**

**యెహె 18:23** దుష్టులు మరణము నొందుటచేత నా కేమాత్రమైన సంతోషము కలుగునా? వారు తమ ప్రవర్తనను దిద్దుకొని బ్రదుకుటయే నాకు సంతోషము; ఇదే ప్రభువగు యెహోవా వాక్కు.

**యోబు యథార్థను బట్టి బ్రదుకుట, ఆశీర్వదించబడుట:**

**4. యథార్థవంతులును: (యోబు)**

**కీర్తన 41:12** నా యథార్థతనుబట్టి నీవు నన్ను ఉద్ధరించుచున్నావు. నీ సన్నిధిని నిత్యము నన్ను నిలువబెట్టుదువు.

**కీర్తన 11:7** యెహోవా నీతిమంతుడు, ఆయన నీతిని ప్రేమించువాడు యథార్థవంతులు ఆయన ముఖదర్శనము చేసెదరు.

**కీర్తన 33:1** నీతిమంతులారా, యెహోవాను బట్టి ఆనందగానము చేయుడి. స్తుతిచేయుట యథార్థవంతులకు శోభస్కరము.

**అబీమెలెకు రాజు యథార్థత:**

**ఆది 20:5** ఈమె నా చెల్లెలని ఆతడు నాతో చెప్పలేదా? మరియు ఆమెకూడా- ఆతడు నా అన్న అనెను.నేను చేతులతో ఏ దోషము చేయక యథార్థహృదయముతో ఈ పని చేసితిననెను.

**యథార్థహృదయులు చేసే ఆరాధన:**

**యోహాను 4:23** అయితే యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది.

**యథార్థముగా మాటలాడితే వచ్చే సమస్య:**

**ఆమోసు 5:10** అయితే గుమ్మములో నిలిచి బుద్ధి చెప్పువారి మీద జనులు పగపట్టుదురు; యథార్థముగా మాటలాడు వారిని అసహ్యించుకొందురు.

**యథార్థతకు దేవుడిచ్చే ప్రతిఫలము:**

**ద్వితి 12:28** నీ దేవుడైన యెహోవా దృష్టికి యుక్తమును యథార్థమునగు దానిని నీవు చేసినందున నీకును నీ తరువాత నీ సంతతివారికిని నిత్యము మేలుకలుగునట్లు నేను నీకాజ్ఞాపించుచున్న యీ మాటలన్నిటిని నీవు జాగ్రత్తగా వినవలెను.

**ఆకీషురాజు దావీదు గురించి చెప్పిన సాక్ష్యం:**

**1సమూ 29:6** కాబట్టి ఆకీషు దావీదును పిలిచి– యెహోవా జీవము తోడు నీవు నిజముగా యథార్థపరుడవై యున్నావు;

**సొలొమోను తన ప్రార్థనలో తండ్రి యథార్థత గురించి దేవునికి విన్నవించుట:**

**1రాజులు 3:6** సొలొమోను ఈలాగు మనవి చేసెను– నీ దాసుడును నా తండ్రియునైన దావీదు నీ దృష్టికి అనుకూలముగా సత్యమును నీతిని అనుసరించి యథార్థమైన మనసు గలవాడై ప్రవర్తించెను గనుక నీవు అతనియెడల పరిపూర్ణ కటాక్షమగుపరిచి, యీ దినమున నున్నట్లుగా అతని సింహాసనముమీద అతని కుమారుని కూర్చుండబెట్టి అతనియందు మహాకృపను చూపియున్నావు.

**5. తన ప్రజలను:– కీర్తన 28:9**

నీ జనులను రక్షింపుము, నీ స్వాస్థ్యమును ఆశీర్వదింపుము. వారికి కాపరివై నిత్యము వారిని ఉద్ధరింపుము.

**కీర్తన 149:4** యెహోవా తన ప్రజలందు ప్రీతిగలవాడు ఆయన దీనులను రక్షణతో అలంకరించును.

**సంఖ్యా21:8** మోషే ప్రజలకొరకు ప్రార్థన చేయగా యెహోవా– నీవు తాపకరమైన సర్పము వంటి ప్రతిమను చేయించి స్తంభముమీద పెట్టుము; అప్పుడు కరవబడిన ప్రతివాడును దానివైపు చూచి బ్రదుకునని మోషేకు సెలవిచ్చెను.

**మత్తయి 1:21**ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను.

**ముగింపు:–**

ప్రియమైన దేవుని బిడ్డా, పడిపోతున్న వారిని, ఆపదలలో ఉన్న వారిని, చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నా వారిని ఉద్ధరించుటకు దేవుడు సిద్ధముగా ఉన్నాడు. అయితే ఈ స్థితిలోనైన మోషేవలే, ఏలియావలే హిజ్కియావలే, దావీదువలే దేవుని వైపు తిరిగి పశ్చత్తాపపడి దేవా నన్ను ఉద్ధరింపుము అని ప్రార్థించుటకు సిద్ధపడుమని కోరుతున్నాను.

**అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక! ఆమేన్!**

**దైవాశ్శీస్సులు.**
**ఆమేన్. ఆమేన్. ఆమేన్**